## బీఆర్‌ఎస్ వస్తే సంక్షేమం..

# కాంగ్రెస్‌ను నమ్మితే అంధకారం



ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- రైతు బంధు ఆపాలని చూసిన కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టాలి
- మానకొండూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

గన్నేరువరం, అక్టోబర్ 29 : కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ఆగం కావొద్దని.. ఆ పార్టీకి ఓటేస్తే ప్రజలు అంధకారంలో పడ్డట్టేనని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ హెచ్చరించారు. ఆదివారం గన్నేరువరం మండలకేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మానకొండూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం చీకటిమయం అవుతుందని, ప్రజలు టార్చ్‌లైట్లు కొనుక్కోవాల్సిందేనని సూచించారు. రాష్ట్రం ఏర్పాటు కాక ముందు రైతు ఆత్మహత్యలు ఉండేవని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకుడు కవ్వంపల్లి సత్యనారాయణ మెడికల్ కాలేజీలో చదివినప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో మూడు మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని, ఇప్పుడు 33 జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి ఏడాదికి 10వేల మంది డాక్టర్లను తయారు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి రసమయి మాట్లాడుతూ, అరవై ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ తెలంగాణలో అభివృద్ధి చేయలేదన్నారు. రైతు బంధు ఆపాలని చూసిన ఆ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టాలని సూచించారు. సీఎం కేసీఆర్ పదేళ్ల కాలంలో తెలంగాణలో ఎంతో అభివృద్ధి చేసి చూపించారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత లక్షలాది ఎకరాలకు సాగు నీళ్లు అందుతున్నాయని, రైతులు ఇతర రాష్ర్టాల నుంచి కూలీలను వలస తీసుకువచ్చే స్థాయికి ఎదిగారని స్పష్టం చేశారు. అంతకు ముందు గ్రామస్తులు డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా బతుకమ్మలు, బోనాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. సభలో కాంగ్రెస్ మహిళా మండలాధ్యక్షురాలు గొడుగు శ్రీలతతో పాటు 100 మంది బీఆర్‌ఎస్‌లో చేరగా వినోద్‌కుమార్, రసమయి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గంప వెంకన్న, సర్పంచ్ లక్ష్మి, నాయకులు మోహన్‌రెడ్డి, మన్మోహన్‌రావు, సుధాకర్, వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- 'కాళేశ్వరం' జలాలతో మెట్టప్రాంతాన్ని సస్యశ్యామలం చేశాం
- అసైన్డ్ భూములకు పట్టాలిచ్చేందుకు కృషి చేస్తాం
- బీఆర్‌ఎస్ హుస్నాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్
- చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం



రేకొండలో జై తెలంగాణ అంటూ నినదిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



రేకొండలో ప్రచారంలో పాల్గొన్న గ్రామస్తులు, పార్టీ శ్రేణులు

చిగురుమామిడి, అక్టోబర్ 29: బీఆర్‌ఎస్ పాలనలోనే అభివృద్ధి వేగంగా సాగుతున్నదని, అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని బీఆర్‌ఎస్ హుస్నాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని రేకొండ, బొమ్మనపల్లి, సుందరగిరి, ఉల్లంపల్లి, కొండాపూర్ గ్రామాల్లో ఆదివారం బీఆర్‌ఎస్ హుస్నాబాద్ ఇన్‌చార్జి, మాజీ మంత్రి పెద్దిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ, 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందన్నారు. మెట్టప్రాంతమైన చిగురుమామిడి మండలానికి 'కాళేశ్వరం' జలాలను అందించి బీడు భూములను సైతం సస్యశ్యామలం చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. రేకొండ చెరువు గతంలో నీరు లేక ఎండిపోయేదని, నేడు నిండుగా కళకళలాడుతున్నదని ఆనందం వ్యక్తం చేశారు. అసైన్డ్ భూములు ఉన్న వారందరికీ పట్టాలు ఇచ్చేలా కృషి చేస్తామన్నారు.

### సీఎం కేసీఆర్‌ను బొమ్మనపల్లికి తీసుకువస్తా..

తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన బొమ్మనపల్లి అంటే సీఎం కేసీఆర్‌కు ఎంతో అభిమానమని, ఇదే విషయాన్ని ఆయన పలు సందర్భాల్లో గుర్తు చేశారని ఎమ్మెల్యే సతీశ్ కుమార్ తెలిపారు. గ్రామంలోని పలువురి పేర్లు సైతం సీఎం ప్రస్తావించారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్ మూడోసారిగా సీఎంగా నిలబెట్టాలన్నారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయిన వెంటనే బొమ్మనపల్లికి హెలికాప్టర్లో తీసుకువస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. తొమ్మిదేండ్లలో తెలంగాణను బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిదంని పేర్కొన్నారు. ఎన్నికల్లో మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. కాగా, కొండాపూర్‌లో 25 మంది కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు.

### అడుగడుగునా నీరాజనం

ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు ఆయా గ్రామాల్లో గౌడ, కురుమ యాదవ, కుమ్మరి తదితర కులస్తులు అడుగడుగునా డప్పు చప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు పట్టారు. ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, మహిళా అధ్యక్షురాలు అందె సుజాత, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు సాంబారి కొమురయ్య, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ పేనుకుల తిరుపతి, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, పన్యాల శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచులు పిట్టల రజిత, కానుగంటి భూమ్ రెడ్డి, చెప్యాల మమత, పెద్దపల్లి భవాని, ఎంపీటీసీలు కొత్తూరు సంధ్య, మిట్టపల్లి మల్లేశం, మెడబోయిన తిరుపతి గ్రామ శాఖ అధ్యక్షులు బిల్ల వెంకట్‌రెడ్డి, కత్తుల రమేష్, కొమ్ము కొమురయ్య, రాగుల వెంకటయ్య, తోడేటి శ్రీనివాస్ మండల నాయకులు వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ రామోజు రజిత, సింగర్ వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకవరం భవాని, రామోజు కృష్ణమాచారి, కొత్త కైలాసం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాంపూర్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

## 3 గంటల కరెంటిచ్చే కాంగ్రెస్సా..?

# 24 గంటలిచ్చే బీఆర్‌ఎస్సా

- ఎవరు కావాలో మీరే నిర్ణయం తీసుకోండి
- అభివృద్ధి చేసేటోన్ని.. మరోసారి ఆశీర్వదించండి
- చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- మల్యాల మండలంలో విస్తృత ప్రచారం

మల్యాల, అక్టోబర్ 29: 'ఎన్నికలు వచ్చాయి. ఎలాగైనా అధికారంలోకి రావాలని ప్రతిపక్షాలు కల్లబొల్లి మాటలతో గ్రామాల మీద పడ్డయి. కాం గ్రెస్ అన్నీ ఫేక్ హామీలు ఇస్తున్నది. కర్ణాటకలో వ్యవసాయానికి పుష్కలంగా కరెంట్ ఇస్తామ ని నమ్మించి మోసం చేసింది. అక్కడ మూడు గం టల కంటే ఎక్కువ ఇస్తలేరు. రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తుంటే ఏం చేయలేక చేతులెత్తేసింది. ఇక్కడ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా సాగుకు మూడు గంటలే చాలు అంటున్నడు. నేనొక్కటే అడుగుతున్నా.. 3 గంటల కరెంటిచ్చే కాంగ్రెస్ కావాలా..? 24 గంటల నిరంతర విద్యు త్ ఇచ్చే బీఆర్‌ఎస్ కావాలా..? మీరే ఆలోచించుకోండి' అంటూ చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. మల్యాల మండలంలోని రాజారాం, పోతారం, ఓగులాపూర్, రాంపూర్‌లో సుంకె రవిశంకర్ స్థానిక నాయకులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. కాగా గ్రామాల్లో సుంకె రవిశంకర్‌కు అడ గడుగునా మహిళలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ మాట్లాడారు. తెలంగాణలో పదేండ్ల క్రితం ఉన్న పరిస్థితులకు, ప్రస్తుత పరిస్థితులకు ఉన్న తేడాను ప్రజలు గమనించాలని సూచించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఘననీయమైన అభివృద్ధి జరిగిందని వివరించారు. ప్రత్యేకంగా సాగునీటి ప్రాజెక్టుల వల్ల నియోజకవర్గం సస్యశ్యామలమైందని హర్షం వ్యక్తం చేశారు. మరోసారి సీఎంగా కేసీఆర్ కావాలంటే ప్రజలు తమ అభిప్రాయాన్ని ఓటు రూపంలో మలిచి స్థానికంగా తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. 'ఏ కష్టం వచ్చిన అందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేసేవాడిని.. మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే... మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని' స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్‌రావు, జడ్పీ కో-ఆప్షన్ సుభాన్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, సహకార సంఘాల అధ్యక్షులు ముత్యాల రాంలింగారెడ్డి, అయిల్నేని సాగర్‌రావు, బోయినిపల్లి మధుసూదన్‌రావు, వైస్ ఎంపీపీ పోతాని రవి, సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి, ఎడిపల్లి సుగుణాఅశోక్, పొన్నం సరోజనామల్లేశం, గొడుగు కుమారస్వామి, సుంకె లచ్చయ్య, బద్దం తిరుపతి, నాయకులు తైదల శ్రీలత, కాకెర సుదర్శన్‌రెడ్డి, పిట్టల శ్రీను, ముద్దం చందు, కోటేశ్వర్ రావు, కట్కూరి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

# మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం

- అనేక సంక్షేమ పథకాలతో అండగా నిలుస్తున్నాం
- హుజూరాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన పట్టణానికి చెందిన 200 మంది మైనార్టీలు

హుజూరాబాద్‌టౌన్,అక్టోబర్29: మైనార్టీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రాధాన్యం ఇస్తున్నదని, పదేండ్లలో వారి కోసం అమలు చేస్తున్న పథకాలే ఇందుకు నిదర్శనమని హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి స్థానిక సిటీ సెంటర్‌లో పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీలు సుమారు 200 మంది బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. కౌశిక్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండి, సంక్షేమ పథకాలను అందిస్తూ మైనార్టీలను ఆదుకుంటుందన్నారు. పలువురు మైనార్టీ నాయకులు మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పలు మైనార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్శితులమై బీఆర్‌ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, 2వ వార్డు కౌన్సిలర్ బర్మావత్ యాదగిరినాయక్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గందె శ్రీనివాస్, మైనార్టీ నాయకులు అమ్జద్ ఉల్లాఖాన్, బీఎస్ ఇమ్రాన్, గఫర్, హర్షద్, ఎండీ ఇసాక్, సర్వర్, సలీం, ఫయాజ్, అజీజ్ పాల్గొన్నారు.